www.netifocusnews.com
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఆదివారం 23, నవంబర్ 2025 వెల: రూ.4/- సంపుటి: 01 సంచిక: 40 పేజీలు: 04
Published From: Hyderabad
Editor: Mankali Tharun




## విచారణకు సహకరించని రవి

- విదేశీ సంస్థలతో సంబంధాలపై మౌనం
- మూడోరోజు ముగిసిన విచారణ

2

## కుటుంబం ఆత్మహత్య

- కుమార్తెతో కలిసి తల్లిదండ్రుల బలవన్మరణం
- ఇటీవలే పెద్దకుమార్తె ఆత్మహత్య
- హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఘటన

2



## రాష్ట్రపతికి గవర్నర్, సిఎం వీడ్కోలు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్మ పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి బయదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ముర్ముకు జ్ఞాపికను బహుకరించారు. మిగతా 2లో..






# కళాకారుల పోరాటం వల్లే తెలంగాణ సాధన

- నియంతలను తరిమికొట్టిన కళాకారులు
- అదే కోవకు చెందిన గొప్ప కవి అందెశ్రీ
- 'జయ జయహే' గీతంపై గత సర్కారు కుట్ర
- కళాకారుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన
- అందెశ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

పాలకులు ఆధిపత్యం చెలాయించాలనుకున్నప్పుడల్లా తెలంగాణ గడ్డమీద పుట్టిన కవులు, కళాకారులు గొంగడి దులిపి, గజ్జకట్టి గళాన్ని సవరించి పోరాటంలోకి దుమికి నియంతలను తరిమికొడతారని చరిత్ర చెబుతోందని.. అలాంటి స్ఫూర్తిదాయకమైన సాహితీవేత్తల్లో ఒకరు అందెశ్రీ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'కవి రాసే పెన్నుల మీద మన్నుగప్పితే ఆ పెన్నులు గన్నులై మొలకెత్తి గడీలను కుప్పకూలుస్తాయి' అన్న నినాదాన్ని నిజం చేసినవారు అందెశ్రీ అని కొనియాడారు. కవులు, కళాకారుల్లో అందెశ్రీ కోహినూర్ లాంటివారని అభివర్ణించారు. తనకు ఆయన ఎంతో ఆప్తులని, మనసుకు దగ్గరివారని భావోద్వేగంతో చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మిగతా 2లో..

## అప్పులపై కాంగ్రెస్ కాకిలెక్కలు

- గత అక్టోబరు నెల కాగ్ నివేదికతో బట్టబయలు
- మేం ఆస్తులు సృష్టిస్తే.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం వైపు పయనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

2






# 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

**ఆజాద్ సహా ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులూ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట సరెండర్**

- ఆయుధాలతో లొంగిపోయిన ఖమ్మం కమిటీ
- సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో లొంగుబాట్లు
- అందరికీ కలిపి 1.41 కోట్ల రివార్డు అందజేత
- మిగిలిన వారూ జనజీవన స్రవంతిలో కలవాలని డీజీపీ పిలుపు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

వరుస లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్లతో కకావికలమవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా సహా 37 మంది శనివారం డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో 25 మంది మహిళలు ఉన్నారు. వారు పెద్దసంఖ్యలో ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఇందులో ఒక ఏకే 47, రెండు ఎస్ఎల్ఆర్ లు, నాలుగు పాయింట్ 303 తుపాకులు, ఒక జీ3 తుపాకీతోపాటు 346 తూటాలను పోలీసులకు స్వాధీనం చేశారు. కాగా, లొంగిపోయిన వారిలో ఏడుగురు ఖమ్మం డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఖమ్మం డివిజనల్ ఏరియా కమి టీ సభ్యుడు నూపో గంగా అలియాస్ నీలేశ్, మడవి సుక్కా, కర్తం మోటు, ఉయుకే బిచ్చే, పూనెం ఉంగి, అబ్కా రైమోతి, కుడియం దేవే పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరితోపాటు భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ కమిటీ సభ్యుడు సోడి సుక్కి, సోడి పైకీ, సోడి హిడ్మా కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఇక ఇటీవల ఏపీలో జరిగిన మిగతా 2లో..



## దమ్ముంటే నిరూపించు చూద్దాం

- మేము ఏ ప్రభుత్వ భూమినీ అమ్మకానికి పెట్టలేదు
- 9,292 ఎకరాల్లో ప్లాట్లు వేసింది 4,740 ఎకరాల్లోనే
- అవి పూర్తిగా ప్రైవేట్ భూములే
- మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు

2




## రేవంత్‌ది ల్యాండ్ లూటింగ్ పాలసీ

- ఆయన ఎనుముల కాదు.. అమ్మకాల రేవంత్‌రెడ్డి
- రూ.5 లక్షల కోట్ల భూములు.. రూ.5 వేల కోట్లకు అమ్మకమా?
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

2

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి



- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతులపట్టుదలకు అభినందన

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

2047నాటికి తెంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రభుత్వంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని మిగతా 2లో..



# కళాకారుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ సారథ్యంలో శనివారం రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్రగీత రచయిత అందెశ్రీ సంస్మరణసభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ హాజరయ్యారు. అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.

తెంగాణ మలిదశ ఉద్యమంలో కవు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెంగాణ గీతం రాసిన చరిత్ర తెంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెంగాణ రాష్ట్ర ప్రజజయ జయ హే తెంగాణ పాటకు గౌరవం దక్కాని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెంగాణ పాట నిలిచింది.. తెంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవు, రచయితకించపరిచే విధంగా గత పాకు చర్యఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెంగాణ ఉద్యమంలో ఒక్క సభ డా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిూదారని అన్నారు. కానీ, తెంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాకు దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెంగాణ ప్రజ గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. తెంగాణ ఉద్యమంలో కీకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్ను మీద మన్ను కప్పితే.. అవి



గన్నులై మొత్తుతాయ్.. మీ గడీకుప్నుయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజకోరుకున్న జయ జయహే తెంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెంగాణ ప్రజఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతుని తెంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజఅహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని డా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెంగాణ ప్రజ, కవు, కళాకారూ ఎన్నో పోరాటాచేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారుతెంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపక్పన చేశారు. తెంగాణ ప్రజ ఆకాంక్ష కోసం జయ జయ హే తెంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెంగాణ రాష్ట్రంలో ప్రజా పారావాని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాకు అండగా నిని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాని నిర్ణయించుకున్నాం. తెంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారుగుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా న్తిం. తెంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాచేసిన చరిత్ర తెంగాణ ఉద్యమ కారు . దేశంలో ఎస్సి వర్గీకరణ అమచేసిన చరిత్ర తెంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితుకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్ష మేర నిర్ణయాతీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో ఎన్ని వజ్రాఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారుఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా న్తిడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రుఅడ్లూరి క్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పురు కవు, గాయకుపాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదామిన్నంటాయి.

## దమ్మ్ముంటే నిరూపించు చూద్దాం

• మేము ఏ ప్రభుత్వ భూమినీ అమ్మకానికి పెట్టలేదు • 9,292 ఎకరాల్లో ప్లాట్లు వేసింది 4,740 ఎకరాల్లోనే • అవి పూర్తిగా ప్రైవేట్ భూములే : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

హైదరాబాద్ ఇండ స్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన విమర్శలను ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దమ్మ్ముంటే ఆధారాలతో నిరూపించాలని శనివారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. 'అబద్ధాలు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావుకు వెన్నతో పెట్టిన విద్య. వారు పదేపదే చేస్తున్న రూ.5 లక్షల కోట్ల కుంభకోణం ఆరోపణలు పూర్తిగా నిరాధారం, అవాస్తవం. దమ్మ్ముంటే ఆధారాలను బయటపెట్టి మాట్లాడాలి. లేదంటే ఈ ప్రచారం పచ్చి అబద్ధం, రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నదని ఒప్పుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. తిమ్మిని బమ్మిని చేయడంలో కేటీఆర్, హరీశ్‌రావును మించినవారు మరొకరు లేరని శ్రీధర్‌బాబు మండిపడ్డారు. 'మీరు 2023 ఆగస్టులో తెచ్చిన ఫ్రీహోల్డ్ జీవోల (19, 20, 21) వెనుక ఉన్న రూ. లక్షల కోట్ల మతలబు గురించి ముందు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పండి. పారదర్శకంగా రాష్ట్ర ఖజానాకు రూ.4 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చేందుకు మేము ప్రయత్నిస్తుంటే... కుంభకోణాలు అలవాటైన బీఆర్ఎస్ నేతలకు మింగుడు పడటం లేదు. సరిగ్గా గత అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు.. ప్రభుత్వం నుంచి తీసుకున్న లీజు భూములకు ఫ్రీహోల్డ్ హక్కులు ఇచ్చి 100 – 200 శాతం ఛార్జీలు విధించి మీరు వసూలు చేద్దామనుకున్న రూ.లక్షల కోట్ల సంగతేంటి? ప్రభుత్వంతో సంబంధం లేని సీఎం రేవంత్‌రెడ్డి సోదరులపై ఆరోపణలు చేస్త రాష్ట్ర ప్రజలు నమ్ముతారనే భ్రమ నుంచి ముందు బయటకు రండి' అని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా, యువతకు ఉద్యోగాలు దక్కకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని విమర్శించారు. వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వం 9,292 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టిందని తమపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ భూముల్లో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసిన ప్రాంతం (ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ) 4,740 ఎకరాలేనని, ఇవి పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములని స్పష్టం చేశారు. మిగిలిన భూములు రోడ్లు, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించామని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

## అప్పులపై కాంగ్రెస్ కాకిలెక్కలు

• గత అక్టోబరు నెల కాగ్ నివేదికతో బట్టబయలు • మేం ఆస్తులు సృష్టిస్తే.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం వైపు పయనం • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్/బెంగళూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతున్న కాకి లెక్కల డొల్లతనం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) అక్టోబరు నెల నివేదికతో బట్టబయలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గతంలో తమ బీఆర్ఎస్ సర్కారు అప్పులతో ఆస్తులు సృష్టిస్తే.. కాంగ్రెస్ సర్కారు అప్పుల సునామీతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంటు వెల్లడించిన లెక్కల ప్రకారం పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు రూ.2.80 లక్షల కోట్లు అప్పులతో కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఉత్పాదక ఆస్తులు సృష్టించిందన్నారు. కానీ, ఒక్క ప్రాజెక్టు నిర్మించకుండా, మౌలిక వసతులకు ఒక ఇటుక పేర్చకుండానే 23 నెలల్లోనే కాంగ్రెస్ సర్కారు తెచ్చిన రూ.2.30 లక్షల కోట్ల అప్పులేం చేశారని ప్రశ్నించారు. ఢిల్లీకి మూటలు మోయడానికే వీటిని ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని 'స్కాంగ్రెస్ ఏటీఎం'గా మార్చారని మండిపడ్డారు. 'ప్రతి నెలా రూ.6000–7000 కోట్లను అప్పులపై వడ్డీల చెల్లింపునకు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ పదే పదే చెబుతున్నారు. కాగ్ నివేదిక ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్– అక్టోబరు మధ్య అప్పులపై 16,529.88 కోట్లు వడ్డీ చెల్లించిందన్న కేటీఆర్.. నెలకు సగటున రూ.2,361.41 కోట్లు మాత్రమే వడ్డీ చెల్లింపులకు వినియోగిస్తున్నారని అర్థమవుతోందన్నారు.

### ఒకే వేదికపై జగన్, కేటీఆర్!

వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బెంగళూరులో భేటీ అయ్యారు. ఒక క్రీడా కార్యక్రమంలో ఇద్దరూ వేదిక పంచుకున్నారు. శనివారం బెంగళూరులో జరిగిన 'సర్జ్ ఈక్వెస్ట్రియల్ లీగ్' (అశ్వక్రీడ) ఫైనల్ పోటీలకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుమారు గంటపాటు సాగిన ఫైనల్స్‌ను ఆసక్తిగా తిలకించారు. విజేతగా నిలిచిన మ్యాగిలెటో బృందానికి జగన్, కేటీఆర్ కలిసి ట్రోఫీ అందించారు. ఈ సందర్భంగా వారు తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

## తెంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

తెంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులనను భర్తీ చేసింది. క్షేత్ర స్థాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షుడు ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్–డాక్టర్ నరేష్ జాదవ్, ఆసిఫాబాద్–ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం–దేవి ప్రసన్న, భువనగిరి–బీర్ల ఐలయ్య, గద్వాల–రాజీవ్ రెడ్డి, హన్మకొండ–ఇనిగాని వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్–సయ్యద్ ఖలీద్ సహిపుల:2 జగిత్యాల–నందయ్య, జనగాం–ధన్వంతి, జయశంకర్–భూపాపల్లి కరుణాకర్, కామారెడ్డి–మల్లికార్జునలను నియమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.



## రాష్ట్రపతికి గవర్నర్, సిఎం వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

## కుటుంబం ఆత్మహత్య

అంబర్‌పేట్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

ఆరు నెలల క్రితం ఆ ఇంటి ఆడపిల్ల బలవన్మరణానికి పాల్పడింది. ఆమె మరణంతో మనస్తాపం చెందారో ? ఆర్థిక ఇబ్బందుల వల్లనో స్పష్టత లేదు కానీ.. ఆ కుటుంబంలో మిగిలిన ముగ్గురు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరు బిడ్డల్లో తమకు మిగిలిన ఒక్క కుమార్తెతో కలిసి భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. అంబర్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం వెలు గు చూసిన ఘటనలో.. శ్రీనివాస్(45), ఆయన భార్య విజయలక్ష్మి(42), వారి కుమార్తె శ్రావ్య(16) బలవన్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. రాంనగర్ కు చెందిన శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతులకు కావ్య, శ్రావ్య అనే కుమార్తెలు ఉన్నారు. దంపతులిద్దరూ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తుంటారు. వీరి పెద్ద కు మార్తె కావ్య ఆరు నెలల క్రితం ఆత్మహత్య చేసుకుంది. శ్రీనివాస్ కుటుంబం నెల రోజుల క్రితం అంబర్‌పేట్‌లోని రామకృష్ణానగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు చేరింది. శ్రావ్య ఇంటర్ విద్యార్థిని, కాగా, శ్రీనివాస్ నివాసముంటున్న ఇంటి నుంచి శనివారం దుర్వాసన వెలువడుతుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇ చ్చారు. పోలీసులు ఆ ఇంటి తలుపులు తెరిచి చూడగా శ్రీనివాస్, విజయలక్ష్మి, శ్రావ్య.. ఉరి వేసుకొని ప్రాణాలు కోల్పోయి కనిపించారు. పెద్ద కుమార్తె ఆత్మహత్యతో మానసిక ఆందోళనకు గురైన దంపతులు, ఆర్థిక ఇబ్బందుల్లో కూడా ఉన్నట్టు తెలిసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌కౌంటర్‌లో మరణించిన మాడ్వి హిడ్మా ఆధ్వర్యంలో పనిచేసిన పీఎల్‌జీఏ బెటాలియన్–1 ప్లాటూన్–బి కమాండర్ మాడ్వి కోసా, సెక్షన్–బి కమాండర్ నుపో సుక్కి కూడా లొంగిపోయారు. సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీకి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమడా తన దళంలోని ఇద్దరు డివిజనల్ కమాండ ర్లు, ఏడుగురు ఏరియా కమిటీ సభ్యులు, 13 మంది సభ్యులతో కలిసి లొంగిపోయారు. కాగా, ఆజాద్, అప్పాసి నారాయణ, సోమడా పేరిట ఒక్కొక్కరిపై రూ.20లక్షల చొప్పున రివార్డు ఉంది. వీరికి ఈ మొత్తంతోపాటు డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున, మిగిలిన వారికి రూ.25 వేల చొప్పున అందజేస్తున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు రూ.1.41 కోట్లను డీడీ రూపంలో అందజేశారు. లొంగిపోయిన 37 మంది నక్సల్స్‌లో 25 మంది మహిళలే ఉండగా, వీరిలో 22 మంది 20–25 ఏళ్ల లోపువారే. వీరిలో చాలా మంది మావోయిస్టు పార్టీలో సప్లయ్, ప్రొటెక్షన్, గార్డు, టైలరింగ్ విధులు నిర్వహించారు. వీరిలో కొంతమందితో మాట్లాడినపుడు.. వచ్చీరాని తెలుగులో మాట్లాడారు. పార్టీ చెప్పిన పనిని తాము చేశామని, ఇప్పుడు భద్రతే ప్రశ్నార్థకంగా మారడంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు వచ్చామని చెప్పారు. ఈ ఆడపిల్లల భవిష్యత్తు గురించి ఏమి చర్యలు తీసుకుంటారని ఎస్ఐబీ ఐజీ సుమతిని ప్రశ్నించగా.. ప్రతి అమ్మాయి బాధ్యతనూ తాము తీసుకుంటామని చెప్పారు.

### మా మధ్య విభేదాల్లేవు: ఆజాద్

మావోయిస్టు పార్టీ నాయకత్వంలో తమ మధ్య విభేదాలు లేవని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాద్ అన్నారు. పార్టీకి చెప్పే లొంగిపోవడానికి వచ్చామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలవడమే మంచిదని, మిగతా వారు కూడా బయటకు రావాలని కోరారు. కాగా, మారుతున్న పరిస్థితులు, పనిచేయలేని నిర్బంధం, అడుగడుగునా పోలీసు క్యాంపుల మధ్య పార్టీ కోసం పనిచేయలేని పరిస్థితి ఏర్పడిందని మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమడా అన్నారు. అందుకే లొంగిపోతున్నట్లు చెప్పారు.

## విచారణకు సహకరించని రవి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

సినిమా పైరసీ కేసులో ఐబొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్ నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు I బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మచుకున్నట్లు పోలీసుఅనుమానిస్తున్నారు. సినిమా సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాపోలీసుఅడిగి తెకున్నారు. అయితే, విచారణలో పోలీసుల:5 రవి సహకరించడం లేదని సమాచారం.

## ముఖ్యమంత్రి రేవంత్‌ది ల్యాండ్ లూటింగ్ పాలసీ

• ఆయన ఎనుముల కాదు.. అమ్మకాల రేవంత్‌రెడ్డి • రూ.5 లక్షల కోట్ల భూములు.. రూ.5 వేల కోట్లకు అమ్మకమా?: బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:

రాష్ట్రంలోని పారిశ్రామిక భూములను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్ముతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆయన పేరు ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు, అమ్మకాల రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ కాదు.. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ లూటింగ్ పాలసీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వమయితే, కాంగ్రెస్‌ది అమ్మకాన్ని పెంచిన ప్రభుత్వమని హరీశ్‌రావు విమర్శించారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న 9,292 ఎకరాల పారిశ్రామిక పార్కుల భూముల విలువ రూ.5 లక్షల కోట్లు అయితే.. వాటిని రూ.5 వేల కోట్లకే ఎందుకు కట్టబెడుతున్నారని ప్రశ్నించారు. మిగతా రూ.4.95 లక్షల కోట్లు కుంభకోణం కాదా? దీని వెనుక ఉన్న మతలబు ఏమిటి? అని నిలదీశారు. 9,292 ఎకరాల్లో రోడ్లు, డ్రైనేజీలు పోగా 4,740 ఎకరాలే ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు బుకాయిస్తున్నారని విమర్శించారు. ఈ కుంభకోణం రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ కంటే రెండు రెట్లు అధికమని తెలిపారు. ఈ అంశ ంపై బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. టీజీఐఐసీ రేటును పక్కనబెట్టి, భూమి ఎస్ఆర్‌వో రేటులో 30 శాతం కడితే చాలు అని రేవంత్ ప్రభుత్వం ఎలా నిర్ణయిస్తుందని హరీశ్‌రావు ప్రశ్నించారు. 'హైదరాబాద్‌లో ఎస్ఆర్‌వో ధరలు తక్కువగా ఉన్నాయి.. త్వరలో పెంచుతామని ప్రకటనలు చేసిన రేవంత్ ప్రభుత్వం.. ఇప్పటి వరకు పెంచలేదు. ముందుగా ఓఆర్ఆర్ లోపల, ఆ తర్వాత బయట పెంచుతామన్నారు. అది అమలులోకి రాకముందే ఈ పాలసీని ఎవరి మేలు కోసం తెచ్చారు? పారిశ్రామిక వేత్తలకు ఒక విధానం, పేదలకు ఒక విధానమా? సవరించిన భూముల రేట్లు కేవలం పేదలకేనా? పేదవాడు కొన్న 60 – 80 శాతం ఎల్ఆర్ఎస్ వసూలు చేశారు. ఇప్పుడు 30 శాతానికే పారిశ్రామిక భూములను మల్టీపుల్ జోన్‌గా మారుస్తున్నారు. పేదవాడికి ఒక న్యాయం.. పెద్దోడికి ఒక న్యాయం ఉంటదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. దేశంలో ఇంత పెద్ద కుంభకోణం మరొకటి లేదని, దీనిపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. 'ఇది మీ అయ్య జాగీర్ కాదు. నాలుగు కోట్ల ప్రజల ఆస్తి. మీరు ఇష్టం వచ్చినట్లు అమ్ముతామంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు' అని హెచ్చరించారు.

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థు సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌ల: ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాల: ప్రపంచ స్థాయి చచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుళ్లడంలో నాగార్జున అక్కినేని, అమ అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశా విద్యార్థురూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాల: ఎందరో ప్రతిభావంతు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కడానీ ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల:4ో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థల: అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశా భవిష్యత్ కథకుపెంపొందించా తన కకొనసాగిస్తోంది. తెంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నారు.

# నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం






## మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్

## గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ

**హైదరాబాద్,నవంబర్22(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన్ర అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి. అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమి గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్ లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామి,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొ÷-టటెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియదర్శి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు.తెలంగాణా- ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్ఠులు, ఫుట్ బల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

## వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు

## లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్

## గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి

**హైదరాబాద్,నవంబర్22(నేటి ఫోకస్ న్యూస్):**

మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టుల ందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివ ధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# సుప్రీం తీర్పు... గవర్నర్ల వ్యవహారం !

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి.అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు

న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్దంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళిసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది.

ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడింది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలేదని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండింగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పుడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో విపక్షపార్టీ సభ్యులు చర్చకు పట్టుబట్టాలి. అప్పుడు సమస్యకు మార్గం దక్కగలదు.

## ఘనంగా సిలువ వెలుగు పండుగ

**ఉమ్మడి మెదక్ జిల్లా. నేటి ఫోకస్ న్యూస్**

రేగోడు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో శనివారం రాత్రి సిలువ వెలుగు పండుగను క్రైస్తవులు చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగను ప్రత్యేకమైన పరమార్ధంతో కూడిన రోజు అని తెలియజేశారు. ఈ పండుగను ప్రధానంగా క్రీస్తు సిలువను మైమ పరచడం తో పాటు క్రీస్తు సిలువ దార వచ్చిన విముక్తిని స్మరించుకోవడం కోసం అని అబ్రహం పాస్టర్ తెలియజేశారు. ఈ సిలువ పండుగను ఐదవ శతాబ్దం నుండి ప్రారంభంచారని దైవ సేవకులు అబ్రహం తెలిపారు. ఈ పండుగను గృహం క్రీస్తు జ్యోతి కోల్పోకుండా నేనే వెలుగు నేనే సత్యమును అన్ని క్రీస్తు మాటలను జ్ఞాపకం చేశారు . ఈ పండుగకు వివిధ సంఘాల దైవ సేవకులు మరియు దైవ సంఘాల భక్తులు పాల్గొని ఈ సిలువ వెలుగు పండుగను చాలా ఘనంగా జరుపుకున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ/వేములపల్లి నవంబర్ 22(ఫోకస్ న్యూస్)**




వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పగడాల శ్రీను గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందగ అతనికి అయినట్టువంటి ఆసుపత్రి ఖర్చులు అరవై వేయిల రూపాయల ఖర్చు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కును మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అందజేశారు ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి,మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్ బొంగర్ల గిరి, పుట్టల వీరయ్య,డి.సైదులు తదితరులు పాల్గొన్నారు



## కార్మికుల్ని దెబ్బతీసే లేబర్ కోడ్లు: వేముల మారయ్య

**హైదరాబాద్: నేటి ఫోకస్ న్యూస్**

కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ముప్పే అని బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య విమర్శించారు. బాగ్ లింగంపల్లిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూకొత్త కోడ్లు అమల్లోకి వస్తే శ్రమికుల హక్కులు బలహీనపడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేసే నిర్ణయాలను కేంద్రం వెంటనే సవరించాలని కోరారు.

## సదాశివపేట పట్టణంలో ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు

**నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 22**




సదాశివపేట పట్టణంలో ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గీత ఆలాపన గాంధీ చౌక్ దగ్గర జరిగింది. తరువాత బసవేశ్వర మందిరము సమావేశ మంటపము లో నష ముక్త్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనిల్ మహేందర్ కార్ , విశిష్ట అతిథిగా స్థానిక సీఐ వెంకటేశం ముఖ్య వక్తగా అంజి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి యువత దురలవాట్ల బారిన పడకుండా ఏ విధంగా నడుచుకోవాలి అనే దాని మీద సమావేశంలో పాల్గొన్న పట్టణంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ముఖ్యఅతిథి అనిల్ మాట్లాడుతూ గతంలో కంటే టెక్నాలజీ ఇప్పుడు చాలా అప్డేట్ గా ఉంది అని దానిని తమకు అవసరమైన రీతిలో వాడుకుంటూ అనవసరమైన దాన్ని వదిలేస్తూ ముందుకు సాగాలని సూచించడం జరిగింది. పట్టణ సీఐ వెంకటేశం మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా కి బానిస అయ్యి రకరకాల సైబర్ క్రైమ్ లకు బలి అవుతున్నారు అని, వాటి వల్ల వచ్చే అనర్ధాలు, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్లు అయిన విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. తెలిసి తెలియక సోషల్ మీడియాలో వివిధ ప్లాట్ ఫామ్ ల వల్ల ఏ విధంగా నష్టపోతున్నారు అనే దాని పైన సవివరంగా ఆయన విద్యార్థులకు చెప్పడం జరిగింది. ముఖ్య వక్తయినా అంజి రెడ్డి నేటి సమాజంలో యువత జాగ్రత్తగా మెదులుకోవాలని, తమ గురువులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, రాబోవు కాలంలో తమ ఏ విధంగా ఉండాలనేది విద్యార్థి దశలో ఇప్పుడే నిర్ణయించుకొని తదనుగుణంగా ప్రణాళిక రూపదిద్దుకొని దానికనుగుణంగా చదువు పైన శ్రద్ధ చూపాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలకు వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు అధ్యాకులకు పవన్ గౌడ్ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.


## డిసిసి అధ్యక్షుడిగా శివసేనారెడ్డి నియామకం.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి డిసిసి అధ్యక్షుడిగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి నియమితులయ్యారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన ఆయన కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా అనతి కాలంలోనే ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. డిసిసి అధ్యక్ష పదవికి పలువురు నాయకులు పోటీ పడగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి తన ప్రధాన అనుచరుడిగా పేరుపొందిన లక్కాకుల సతీష్ కుమార్ పేరు ప్రతిపాదించగా అధిష్టానం మాత్రం ఊహించని రీతిలో శివసేనారెడ్డి పేరు ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయనను అభినందించారు.

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సినిమా
www.netifocusnews.com
ఆదివారం
23, నవంబర్
2025
Follow: netifocusnewsdaily




# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

## 23న రాజసాబ్ నుంచి పాట విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

# నాస్తిక వాదనలు అర్థం లేనివి

## రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి

దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే





ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.

# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

## అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ

అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్ట్‌లతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌట్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది.




# వారణాసిలో.. రక్తం తాగే సీన్

**ఛిన్నమస్తాదేవి రూపంగా ఊహాగానాలు**

దర్శక ధీరుడు రాజమౌళి ఒక సినిమా తెరకెక్కిస్తున్నాడంటే..వడుదలయ్యే వరకు కథపై చర్చిస్తూనే ఉంటారు. తాజాగా ఇప్పుడు వారణాసిపై ఎవరికి వారు తమ ఊహలను జోడించి కథలు అల్లుతున్నారు. జక్కన్న మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అందరిలా వీడియోని రిలీజ్ చేయకుండా సినిమా కథను తెలిపే ప్లేసెస్, షాట్స్ ను చూపించి వారణాసి టైటిల్ ను రిలీజ్ చేశారు.అందులో ఒక్క షాట్ ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ చేసింది. అదే ఒక దేవత షాట్.. ఆ దేవత చాలా భయంకరంగా కనిపిస్తుంది. నగ్నంగా ఉన్న ఆ దేవత ఒక చేతిలో కత్తి.. ఇంకో చేతిలో తన తలను పట్టుకొని.. సంభోగంలో ఉన్న స్త్రీపురుషల మీద కాళ్లు పెట్టి.. తన మెడ నుంచి మూడు రక్తధారల్లో.. రెండు కింద ఉన్న ఇద్దరు ఆడవారు చెరో వైపు తాగుతుండగా.. మూడో రక్తధార.. డైరెక్ట్ గా చేతిలో ఉన్న తల నోట్లోకి వెళ్తున్నట్లు కనిపించింది. దేవతలందరిలో చాలా పవర్ ఫుల్ దేవతగా కొలవబడే ఛిన్నమస్తా దేవినే ఆ షాట్ లో కనిపించే దేవత. ఛిన్నా అంటే ఖండించినా అని అర్థం.. మస్తా అంటే తల.. తన తలను తానే ఖండించుకోవడంతో ఆమెకు ఛిన్నమస్తా దేవి అనే పేరు వచ్చింది. ఇక అలా ఖండించడం వెనుక ఉన్న కథను చాలామంది చాలారకాలుగా చెప్పకొస్తారు. అందులో ఒకటి.. మందాకినీ నదిలో పార్వతి దేవి స్నానం ఆచరిస్తుండగా ఆ నీటిలో ఉన్న మాయనో ఏమో తెలియదు కానీ దేవికి కామ కోరిక రగులుతూ ఉంటుంది. సమయం కానీ సమయంలో ఇలాంటి కోరిక రావడంతో పార్వతి దేవి కోపోద్రికురాలు అవుతుంది. ఇంకోపక్క తనతో పాటు స్నానం ఆచరిస్తున్న చెలికత్తెలు అయిన డాకిని, వర్ణినిలకు తీవ్ర ఆకలి వేస్తుంటుంది. వారు దేవిని తమకు చాలా ఆకలి వేస్తుందని అడుగుతారు.ఇక అన్నపూర్ణాదేవి అయిన పార్వతి దేవి.. ఆకలి అన్నవారి ఆకలి తీర్చడానికి తనను తానే ఆహారంగా మార్చుకుంది. శరీరంలో రగులుతున్న కామాన్ని ఆపడానికి.. రతీ మన్మథుల శరీరాల మీద నిలబడి.. తన తలను తానే ఖండించుకొని.. డాకిని, వర్ణినిలకు రక్తాన్ని ఇచ్చి ఆకలి తీరుస్తోంది. మరో రక్తధార నేలమీద పడితే.. తన రక్తంతో సృష్టి నాశనం అవుతుందని.. తన నోటికే ఆ రక్తధారను అందిస్తుంది. పార్వతి దేవిని అలా చూస్తే ఎవరికైనా గగుర్పాటు పుడుతుంది అని చెప్పొచ్చు. పార్వతి దేవి ఈ రూపాన్ని రౌద్ర రూపంగా పూజిస్తారు. ఇక వారణాసికి ఛిన్నమస్తా దేవికి సంబంధం ఏంటి అంటే.. రణ కుంభ( పృథ్వీరాజ్ సుకుమారన్) ఈ సినిమాలో ఒక తంత్ర విద్యను అభ్యసిస్తాడు. అందులో భాగంగానే ఈ దేవతకు పూజ చేస్తాడు. ఇక ఆ శక్తితో మందాకినీ(ప్రియాంక చోప్రా)ను అంతమొం దించే ప్రయత్నంలో రుద్ర( మహేష్ బాబు) ఆమెను కాపాడడానికి వస్తాడు..అని నెటిజన్స్ చెప్పకుంటున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే సినిమా విడుదలయ్యేవరకు ఆగాల్సిందే.

